క్లుప్తంగా

భవన నిర్మాణాల పరిశీలన



స్థానికులతో మాట్లాడుతున్న నిమ్మన దాస్

సోంపేట: సచివాలయ భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. జింకిభద్ర సచివాలయం పరిధిలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాలను ఆదివారం పరిశీలించారు. పనులు వేగంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఉప సర్పంచ్ సాహుకారి జానీ, పార్టీ నాయకులు టి.శేఖర్, టి.షణ్ముఖ, పి.బాబురావు, లక్ష్మణరావు ఉన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ



భూమిపూజ చేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కంచిలి-2 సచివాలయం పరిధి దాకరాపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 7 లక్షతో చేపట్టనున్న 200 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఉపసర్పంచ్ బడియా నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ దొక్కర దాలయ్య, సచివాలయ కన్వీనర్ జోగేశ్వర చౌదరి ఉన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన పలాస న్యాయవాదులు



హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్‌తో బార్ అసోసియేషన్ సభ్యులు

కాశీబుగ్గ: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్‌ను జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో పలాస కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాకుళంలో శనివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలాస కోర్టులో మౌలిక సదుపాయాలు కల్పించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.విశ్వేశ్వరరావు, సభ్యులు పిండి వెంకట్రావు, ఎం.డి.ఫైయాజ్ అహ్మద్, వాకాడ రవి కోరారు.

ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ



కొత్తపల్లిలో మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

టెక్కలి/కోటబొమ్మాళి: టెక్కలి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన కొందరు ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబాలను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. కోటబొమ్మాళి మండలం కొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దుబ్బ రమేష్, కళింగపట్నం కృష్ణారావు మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. కృష్ణారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. చిన్నసాన గ్రామంలో ముదిలి లచ్చయ్య కుటుంబాన్ని, టెక్కలి మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన కురమాన కృష్ణారావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయన్ని పరామర్శించారు. కోటబొమ్మాళి మండలం పార్టీ అధ్యక్షుడు ఎస్.సత్యరాజ్, నాయకులు చింతాడ గణపతి, బి.ఎల్లయ్య, బి.రాము, డి.సింహాచలం, గోపాలరావు, రవి, పి.శ్రీనివాస్ ఉన్నారు.

బహాడపల్లి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మందస: లొహరిబంద పంచాయతీ ఉద్దాన ప్రాంతమైన గొల్లలపాలెంలో రామకృష్ణపరమహంస, వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పరీక్షలు జరిగాయి. 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు వ్యక్తిగత ప్రతిభా పోటీలు నిర్వహించగా, బహాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న సాలిన వెన్నెల, 8వ తరగతి విద్యార్థిని అందాల శ్రీదేవి, టెన్త్ విద్యార్థులు సాలీన రాహుల్, మట్ట లిఖిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు సంస్థ ప్రతినిధి నర్తు ప్రశాంత్ బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అంబటి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు కుత్తుం ప్రకాశరావు, ఈగల శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు అభినందించారు.

రాజ్యాంగమే సుపరిపాలనకు దిక్సూచి

రాజ్యాంగమే సుపరిపాలనకు దిక్సూచి అని వక్తలు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



కాశీబుగ్గ: మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

అంబేడ్కర్ స్ఫూర్తితో పరిపాలన :మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆయన అడుగుజాడల్లో పయనిస్తున్నామని చెప్పారు. పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగం నిర్మాణం, ముందు, వెనుక జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణారావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, మున్సిపల్ విప్ శంకర్‌పండా, కౌన్సిలర్లు సవర సోమేష్, పిచ్చుకల అజయ్, పోతనపల్లి హరిప్రసాద్, బల్ల శ్రీనివాస్, ఛీడి కుమార్ పాల్గొన్నారు. అలాగే పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంక్షేమ సంఘ నాయకులు, దళిత ఉద్యోగులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

బడుబలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ :జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం: భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని.. అతని ఆశయసాధను అందరూ కృషిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. భారతరాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడమే రాజ్యాంగ మౌలిక లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ కూడలిలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి కూడా పూలమాల వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పాడ నారాయణమ్మ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సల్లా సుగుణ, ఏఎంసీ చైర్మన్ బాబురావు, జిల్లా ప్రచారవిభాగ కమిటీ అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, పార్టీ నాయకులు కారింగి మోహన్‌రావు, పిలక సంతు, కౌన్సిలర్లు, సుగ్గుప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్నాథం, నీలాపు లక్ష్మి, రజీయా సుల్తానాబేగం, జి.ప్రదీప్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి, పరపటి కోటి పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



ఇచ్ఛాపురం రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పుష్ప, ఉపాధ్యాయులు



కంచిలి సచివాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



పలాస: మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది విశ్వేశ్వరరావు



టెక్కలి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ సరోజనమ్మ



టెక్కలి: తలగాంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి



సంతబొమ్మాళి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి దితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న సర్పంచ్ ఢిల్లీరావు, యువతి యువకులు



కవిటి: శిలగాం సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్



కవిటి: కొత్తపుట్టుగలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్



కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి తదితరులు



నందిగాం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తదితరులు



మందస: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

సత్యసాయి బోధనలు ఆచరణీయం

కవిటి: సత్యసాయిబాబా వారి బోధనలు అందరికీ ఆచరణీయమైనవని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బొరివంకలోని కల్యాణ మండపంలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బాబా జన్మదినోత్సవంలో పాల్గొన్నారు. భజన కాలక్షేపంలో భాగస్వాములయ్యారు. భజన మండలి ఆధ్వర్యంలో సభ్యులు చైర్‌పర్సన్ విజయను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీరాంప్రసాద్, సతీష్, బి.శంకరరావు పాల్గొన్నారు.



కంచిలి: భూలోకమాతకు పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

కార్తీక పౌర్ణమి వేడుకల్లో..

కంచిలి: కార్తీక పౌర్ణమి వేడుకల్లో భాగంగా మకరాంపురంలోని షిర్డీసాయిబాబా, భూలోకమాత ఆలయాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పూజలు నిర్వహించారు. ఆమెతోపాటు స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, స్థానిక నాయకులు ఎలుసూరి అప్పారావు, కృష్ణారావు, త్యాగరాజు, బిరకట రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సూదికొండలో కార్డన్ సెర్చ్



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



ఓ ఇంటి వద్ద మహిళ నుంచి వివరాలు ఆరా తీస్తున్న పోలీసులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 19వవార్డు సూదికొండలో పోలీసులు ఆదివారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాశీబుగ్గ ట్రైనీ డీఎస్పీ ఎస్.రాజా నేతృత్వంలో వాహనదారులను తనిఖీ చేశారు. సూదికొండలో ఉన్నటువంటి సుమారు పది వీధుల్లోని ఇంటింటా పోలీసులు, ఆర్మడ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, వజ్రపుకొత్తూరు, మందస ఎస్సైలు మధు, ఎస్.హరికృష్ణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ దాత దంపతులకు సత్కారం

కంచిలి: బెల్లుపడ గ్రామంలో నూతనంగా పునర్నిర్మించిన రుక్మిణి రాధాకృష్ణ ఆలయ నిర్మాణ దాత ఒబినిండి సోమేష్, నాగలక్ష్మి దంపతులను స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు దంపతులు దుశ్శాలువతో ఆదివారం ఘనంగా సన్మానించారు. బెల్లుపడ ఆలయం ఆవరణలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మాణదాత దంపతులకు రాధాకృష్ణుల విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. స్థానిక సర్పంచ్ అయిధం జయరాం, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణదాత దంపతుల్ని సన్మానిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

కోటబొమ్మాళి:

కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలోని విద్యుత్‌నగర్‌లో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నూక సత్యరాజ్, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, స్థానిక సర్పంచ్ కాల్ల సంజీవరావు ఆధ్వర్యంలో గృహసారథులు ఆదివారం ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌వో తారకేశ్వరరావు, నాయకులు గందాపు ప్రశాంత్, బమ్మిడి శ్రీనివాస్, ఇర్రి చిరంజీవి ఉన్నారు.



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

20వ వార్డులో పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్



పనులను పరిశీలిస్తున్న సంతోష్‌కుమార్

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని 20వ వార్డులో ఆదివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ దృష్టికి వార్డు సమస్యలను స్థానికులు తీసుకుని వెళ్లారు. దీంతో ప్రత్యేక సిబ్బందితో శివాజీనగర్, సూదికొండ రోడ్డు, సాయిబాబా ఆలయం వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు.

ఘనంగా వికసిత్‌భారత్ సంకల్పయాత్ర



కోటబొమ్మాళిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి,వాంగ్రాడ పంచాయతీల్లో ఆదివారం వీక్షిత్ భారత్ సంకల్పయాత్రను ఎంపీడీవో కె.పవణేంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేసి కార్యక్రమం ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ, ఈవోపీఆర్డీ బి.రామారావు, వెలుగు ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీఎం కె రాము, సీసీ బి రామకృష్ణ పాల్గొన్నారు.

మన మైత్రీ ఫౌండేషన్ ఆర్థిక సాయం

సంతబొమ్మాళి: లక్కివలస గ్రామానికి చెందిన బొంగు సోమేష్ హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో అతనికి మన మైత్రీ ఫౌండేషన్ అండగా నిలిచింది. వైజాగ్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సోమేష్‌ను ఆదివారం పరామర్శించిలో ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సభ్యులు గిన్ని అప్పలరాజు, వైశ్యరాజు సీతారాం, బుడ్డెపు ఢిల్లేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



ఎన్‌సీసీ జెండాకు కవాతు చేస్తూ గౌరవ వందనం అర్పిస్తున్న క్యాడెట్లు

ఇచ్ఛాపురం: పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీ, ఉపాధ్యాయ సిబ్బంది టి.గణేష్, ఎన్.జోగోష్, ఉమాశంకర్, లోహిదాస్, స్థానిక వ్యాపారవేత్త బత్తుల వెంకటరమణ పాల్గొన్నారు.

వైభవంగా గీతాజ్ఞానయజ్ఞం



కవిటి:యజ్ఞం నిర్వహిస్తున్న అర్చకులు

కవిటి: దూగానపుట్టుగలోని గీతామందిరంలో గీతాజ్ఞానయజ్ఞం ఆదివారం వైభవంగా జరిగింది. కార్తీకపౌర్ణమి సందర్భంగా పండితులు లోక్‌నాథ్ పాడి ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దూగాన భద్రాచలం, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలంకరణలు చేశారు.



కవిటి చంద్రశేఖర ఆలయంలో కార్తీక దీపారాధన ఉత్సవం

మల్లన్నకు ప్రత్యేక పూజలు

టెక్కలి: కార్తీక పౌర్ణమి సందర్భంగా రావివలస ఎండల మల్లికార్జునస్వామికి ఆదివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులంతా ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేసి అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సీత కోనేరులో కార్తీక దీపాలను విడిచి పెట్టారు.



కవిటి:కెకపాసుకుద్ది శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో కార్తీక నోములు

ఇచ్ఛాపురం రూరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో కేదారీశ్వర నోములు ఆచరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



టెక్కలి: మల్లన్నకు పౌర్ణమి పూజలు చేస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం రూరల్: బలరాంపురంలో పూజలందుకుంటున్న బాలింకేశ్వరస్వామి

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి, కేశపురం, తులసిగాం, బిర్లంగి గ్రామ సచివాలయాల పరిధిలో ఒక్కో వలంటీర్ పోస్టు ఖాళీగా ఉందని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు ఆదివారం తెలిపారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈ నెల 28 తేదీలోగ అందజేయాలన్నారు. 29న తరఖాస్తుల పరిశీలన, 30న ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఇచ్ఛాపురం: పట్టణ స్వచ్ఛంద సంస్థ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి క్విజ్ పోటీలను ఆదివారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో క్విజ్, డిబేట్ పోటీలు జరిగాయి. 12 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్‌లో మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్ ఈదుపురం, సత్యసాయి పాఠశాలలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. డిబేట్ పోటీల్లో ఎం.కీర్తి (జెడ్పీహెచ్‌ఎస్ శాసనం), పి.దీపక్ (ఏపీఎంఎస్ పురుషోత్తపురం), ఎస్.కుమారస్వామి (జెడ్పీహెచ్‌ఎస్ ఈదుపురం) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. ఈ పోటీలకు విశ్రాంత ఉపాధ్యాయుడు కె.మోహన్‌రావు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.నరసింహమూర్తి, ప్రతినిధులు ఉమామహేశ్వరరావు, నరసింహమూర్తి, వెంకటరమణ, లోహిదాస్, శశిభూషణ్ గౌడో, డి.గోపి పాల్గొన్నారు.



మండలస్థాయి క్విజ్‌పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు